**అదృష్టం వుంటే అడవిలోవున్నా నడిచొస్తుందంటారు. ఆ అదృష్టం కూడా అప్పుడప్పుడూ దారి తప్పుతుందా? లేక, అదే సరైన దారనుకుని సరిపెట్టుకోవాలా?**

**రోజులాగే కిష్టయ్య, ఉదయం ఏడవగానే బస్టాండులోని కిళ్ళీకొట్టు తెరిచి కూర్చున్నాడు. జనం పల్చగా వున్నారు, బస్సు గురించి కనుక్కునేవాళ్ళు, బస్సు కోసం నిలబడేవాళ్ళు, ఆ రోడ్డున అటో, ఇటో పోయేవాళ్ళు, అడపా దడపా సిగరెట్టో, బీడీవో, పానో ఏదో ఒకటి చెల్లుతూ వుంటుంది కిష్టయ్యకి.**

సరుకు చెల్లినా, చెల్లనినాణెం కూడా రాని పోలీసు బేరాలు, పది పైసల సిగరెట్టుకి పది రోజుల అరువు ముఖాలు, కబుర్లు చెప్తూ, కాలక్షేపం చేస్తూ, బీడియో, సిగరెట్టో ఉచితంగా పొందజూసేవాళ్ళు, ఇలా రకరకాల బేరాలు కిష్టయ్యకి అలవాటే!

కిళ్ళీ కొట్లలో చాలా రకాలున్నాయి. కొన్ని సైజులో కాకపోయినా, సర్వ్ చెయ్యడంలో డిపార్ట్‌మెంటు స్టోర్సుతో తూగేవి. కిళ్ళీ తప్ప దొరకనివి కొన్ని. కిష్టయ్యది ఈ రెంటికీ మధ్య రకంది. కిళ్ళీతోపాటు జర్దాలు, బీడీలు, సిగరెట్లు, పక్కనున్న ప్రైమరీస్కూలు పిల్లలకోసం బిళ్ళలు, చాక్లేట్లు ఇవి అమ్మే వసువులు. అమ్మనవి, అలంకరణకోసం పెటినవి అయిన రెండు అమ్మాయిల ఫ్రేములు, ఆ పక్కన ఆనవాయితీగా వెంకటేశ్వర స్వామి ఫోటో ఎదురుగా గాజుపలకకింద పెట్టిన యిద్దరు సినీ హీరోలు.

కిష్టయ్య అన్నీ సరుకుని, తమలపాకులు మాగిపోయినవి కత్తిరిస్తూ కూర్చున్నాడు. పొద్దెక్కితే, బేరాలెక్కువయితే ఈ పని కుదరదు. కత్తిరిస్తూ ఆలోచిస్తున్నాడు.


సంవత్సరమయింది కొట్టుపెట్టి. ఇప్పటి వరకు సజావుగానే సాగింది. ఇకముందు సాగుతుందనే నమ్మకమూ వుంది. కాని ఇలాగేవుంటే, జీవితం గడిచిపోతుందిగాని సుఖంలేదు. ఇంకా సంపాదించాలి. అంటే వ్యాపారం పెంచాలి. తాహతులేదు తండ్రి పోతూపోతూ మిగిల్చిన వెయ్యిరూపాయిలు ఈ కొట్టుకి సరిపోయాయి. ఏ యిన వాడు ఈ మాత్రమైనా మిగిల్చినందుకు సంతోషించాల్సిందే। తనకప్పుడే పాతికేళ్ళొస్తున్నాయి. తగినంత సంపాదించి, పెళ్ళి చేసుకోవాలని తహతహ. ప్రస్తుతానికి తనకితోడు. తిన బాధ్యతఅయినవాడుతమ్ముడు కిష్టయ్యఇలా అటు ఆలోచనల్నీ, ఇటు ఆకుల్నీ కత్తిరిస్తూండగా రిక్షా తొక్కే మైసయ్య వచ్చి. "పది పైసల బీడీలియ్యి కిష్టన్నా!" అనడగ్గానే, ఆలోచనల్ని, ఆకుల్నీ పక్కన పెట్టి, మైసయ్యడిగిన బీడీలివ్వబొతూ, డబ్బుల కోసం చూసేడు. ఇంకా బోణీ కాలేదు ఈ మైసయ్య బాగా తెలిసినోడు. పైసలిస్తానంటాడో. తర్వాతంటాడో? ముందే అరువు బేరమంటే కష్టంగా వుంటుంది, అనుకుంటూ ఆగేడు.

"ఎంది కిష్టయ్యా! నప్పుడు సేస్తలేవు; పొద్దుగాల పొద్దుగాల ఏమాయె!" అంటూ నిక్కరు జేబులోకి చెయ్యిపోనిచ్చాడు మైసయ్య జేబులో చెయ్యి పెట్టేడుకదా. డబ్బు లివ్వబోతాడా అని, నాలుగు బీడీలు తీసిచ్చాడు.

"నప్పుడు సేసేదేంది? దుకనం గిప్పుడే తెరిసినాయె! నాలుగూ సదురు కోదా." అంటూ చెయ్యి చాపేడు కిష్టయ్య

రిక్షా మైసయ్య జేబులోంచి అగ్గిపెట్టె తీసి "అప్పటికి తలేవే! ఇంక బేరమే లేక పాయె" కిష్టయ్యకి వొళ్ళుమండింది. ఎంది మైసయ్యా నువ్వనేడిది? నాకిక్కడ బోణీకాక యె నువ్వు జేబుల సెయ్యేసె పైసలిత్త ఏనుకున్న. కాడ్డబ్బి తీసవని కలగన్ననా?"

'ఉండెహె! జేబిల ఉన్నాయేమొసూస' నని మైసయ్య నిక్కరు, చొక్కా జేబులన్నీ వెతికి రెండు అయిదుపైసల బిళ్ళలు తీసి కిష్టయ్యకిచ్చాడు మైసయ్యకి తెలుసు కిష్టయ్యతో తగూ పెట్టుకుంటే కుదరదని. అసలే అరువియ్యడని. అందుకోబోతున్న అయిదుపైసలో ఒకటి చెయ్యిజారి కింద పడగా, కిష్టయ్య వంగితీస్తూ, "అరె! దీన్నంగతే మర్సినా!" అంటూ క్లిప్పులున్న అట్టలో దాచుకున్న 'భాగ్యలక్ష్మి'ని తీశాడు. నిన్న సాయంత్రమే తీసుకొచ్చాడు; ఇవాళే అమ్మకం ప్రారంభం. చాలా రోజులాగిపోయి మళ్ళీ కొత్తగా మొదలయింది "భాగ్యలక్ష్మి" పేరుతో లాటరీ. మళ్ళీ అంగడికీ, ఇటు ఏజెంట్లకీ, **అటుకొనేవాళ్ళకీ కొత్తవుత్సాహాన్నికలుగ**



జేసున్నాయి. కిష్టయ్య ఇదివరకెప్పుడూ అమ్మలేదు. అందరూ "పెట్టి బాగా పోతయి" అనడమూ, ఒకరిద్దరు "భాగ్యలక్ష్మి"ని అడిగి పోవడమూ జరిగాక, కొంత ఆశకలిగి కొంత నమ్మకం ఏర్పడి, మూడు సీరీస్‌కి మూడు వందల టిక్కెట్లు తెచ్చిపెట్టాడు. రాగానే అన్నీ సర్దాడు. కాని, అలవాటు లేని వస్తువవడంతో, మర్చిపోయాడు. ఇప్పుడే అయిదు పైసలకోసం వంగగానే, నిన్న సాయంత్రం తను పెట్టిన అట్ట కనబడింది. తీసి తుడిచి, ఎత్తుగా కనపడేలా పెట్టాడు

రిక్షా మైసయ్య చూశాడు.


"ఏంది కిష్టయ్యా! లాటరీ తెచ్చినావు; మరి సెప్పకపోతివి."

"సెప్పేదేందిర! గిప్పుడే నీ ముంగటే కద తీసి పెట్టిన."

"అబ్బో! మనోళ్ళు శానామంది కి లాటరీ తీస్తను. గిట్లైనా గీసారి కొనాలె."

మైసయ్యకి లాటరి కొత్తకాదు. సంవత్సరం క్రితం లాటరీ తాతగ్గర అదేదో లాటరీ పదిలక్ష లున్నాయని చెప్పి కొనిపిస్తే పది రూపాయిలొచ్చెయి. "నీ చెయ్యి మంచిది. మొదటిసారే తగిలింది. ఈ పదేటి పది టిక్కెట్లు కొను. ఈ సారి తప్పక ఇంక ఎక్కువొస్తది"ని చెప్పి కొనిపించేడు. ఒకటీ రాలేదు. అంతే! మళ్ళీ ఎప్పుడూ మైసయ్య లాటరీ టిక్కెట్టు కొనలేదు.

ఇప్పుడు మళ్ళీ ఫెళఫెళలాడుతూ కొత్త రూపాయి నోటలా, కళకళలాడుతున్న రంగులతో "భాగ్యలక్ష్మి" కనబడుతుంటే మైసయ్య మనసూరుతోంది. కిరాయిపోను అయిదార్రూపాయిలయినా సంపాదించి భాగ్యలక్ష్మిని కొనాలనుకుని, బీడీ వెలిగించుకుని, రిక్షా తొక్కుకుంటూ బజారు వైపు వెళ్ళిపోయాడు మైసయ్య. మైసయ్య వెళ్ళిపోగానే, లాటరీ టిక్కెట్లు చూస్తూ కూర్చున్నాడు కిష్టయ్య. తనో టిక్కెట్టు మంచి నెంబరున్నది తీసుకుంటే ఛ! అమ్మేవాడెప్పుడూ అమ్మకానికి బోణీ చెయ్యకూడదు. ఇది వ్యాపారసూత్రం. ఈ రోజు కనీసం పాతికటిక్కెట్లయినా అమ్మాలి. ఇంతలో అరటిపళ్ళపైన ఖాళీగెలలను కోస్తున్న అఫ్‌జల్ కిష్టయ్య దగ్గరకొచ్చి "కిషన్ భాయ్! ఏక్ చార్‌మినార్ దేవ్‌నా" అన్నాడు. ఇచ్చిన సిగరెట్టుని పక్కన దీపంబుడ్డి దగ్గర ముట్టించుకుని, పదిపైసలు బల్లమీద పెట్టి, లాటరీటిక్కెట్లను చూసి ఆశ్చర్యంగా, ఆశగా కనుబొమ్మలెగరేశాడు. వెంటనే జేబులోంచి ఓ రూపాయితీసి కిష్టయ్యకిచ్చి టిక్కెట్టిమ్మన్నాడు. "తుమ్ లేవ్‌నా. అఫ్‌జల్ భాయ్"




# భాగ్యలక్ష్మి

విశ్వనాథ సూర్యనారాయణ

(ఆంధ్రుల
(ఆరాధ్య రచయిత్రి)
శ్రీమతి యద్దనపూడి
సులోచనారాణి కానుక...
పెళ్ళాడిన అమ్మాయిని ప్రేమించనివాడు నికృష్టుడైన మగవాడంటుంది - సీత. ప్రేమ, పెళ్ళి కావాలనుకుంటుంది - ఇందిర. పెళ్ళి వేరు, ప్రేమ వేరుగా చూస్తాడు - విద్యాపతి. ఈ ముగ్గురి అంతః సంఘర్షణకు అద్దం పట్టిన నవల...
సీతాపతి
వెల: 12.50

మీ దగ్గరలో వున్న బుక్ షాపుల్లో అడగండి! లేదా - పుస్తకం ధరలో 1 రూపాయి తగ్గించి M.O. చేయండి ఆ రూపాయికి వి.పి.లో పంపగలం!

నవసాహితి
బుక్ హౌస్
ఏలూరు రోడ్,
విజయవాడ-520002


# ప్రవేశములకు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖవారిచే రికగ్నయిజ్ చేయబడిన దిగువ కోర్సులకు తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో విద్యార్థినీ/విద్యార్థులకు Postal/Regular శిక్షణ ఇవ్వబడును. పరీక్షలు July 1981 లో Board of Technical Education వారిచే ఆంధ్రప్రదేశ్‌లో 40 సెంటర్లలో నిర్వహించబడును.

| Sl. No. | కోర్సులు | విద్యార్హత | మొత్తం సీట్లు |
|---|---|---|---|
| 1. | అగ్రికల్చరు | VII th Pass or above | 60- రెగ్యులర్<br>80- Postal |
| 2. | అకౌంటెన్సీ | S.S.C. Pass or above | 40-Regular<br>60- Postal |
| 3. | బ్యాంకింగ్ | S.S.C. Pass or above | 40-Regular<br>60- Postal |

Stiphend : శిక్షణా కాలంలో పూర్తి కోర్సుకు FC వారికి Rs. 100/- BC వారికి Rs. 125/- SC & ST వారికి Rs. 150/-లు ఇవ్వబడును. Postal Studentsకు ఉచితంగా పుస్తకములు మరియు నోట్సు పంపబడును.

ఉద్యోగావకాశములు : అగ్రికల్చర్ పాస్ అయిన పిదప ఫీల్డ్‌మెన్, ఫీల్డ్ అసిస్టెంటు, VDOలుగ సమితి ఆఫీసులలో, చెక్కెర ఫ్యాక్టరీలలో, బ్యాంకులలో Rs. 600/- జీతం గల ఉద్యోగావకాశంలు కలవు. అకౌంటెన్సీ మరియు బ్యాంకింగ్ పాస్ అయిన పిదప LDA మరియు జూనియర్ అకౌంటెంట్లుగా పబ్లిక్ మరియు ప్రైవేటు సెక్టర్‌లలో Rs. 650/- జీతంగల ఉద్యోగం పొందవచ్చును.

దరఖాస్తులు మరియు ఇతర వివరాలకు Rs. 3/- M.O. ద్వారా లేదా స్వయంగా చెల్లించి క్రింది చిరునామా నుండి 10 రోజుల లోపుగా పొందవచ్చును. M.O. కూపను పైన వారికి ఏ కోర్సు ఫారం కావలెనో వ్రాయవలెను.

ప్రిన్సిపాల్

శ్రీనివాస్ మెమోరియల్ వ్యవసాయ శిక్షణా కేంద్రము

Flat No-9, M.I.G.H., Vidyanagar Main Road,
Near S.V.E.S. College, HYDERABAD-500 044


అన్నాడు కిష్టయ్య. మూడు కట్టల్లోనూ తనకిష్టమైన పసుపు రంగున్న సీరీస్‌లోంచి ఓ టికెట్ ఏరుకుని. "యే కబ్ నికలేగా" అని అడగ్గా "ఛార్ పంద్రా దిన్ హై" అన్నాడు కిష్టయ్య. అఫ్‌జల్‌కి కూడా లాటరీ టిక్కెట్లు కొనే అలవాటుంది. కాక పోతే ఒకటికి మించి కొనడు. "లగేతో ఏక్ సేహీ లగ్‌నా. జబ్ హోగీ ఖుష్ కిస్మతీ" అని అంటుంటాడు. కాని పళ్ళమ్ముకున్న పదేళ్ళ నుంచి. వంద టిక్కెట్లైనా కొనుంటాడు. ఇప్పటికి ఒక్కటీ రాలేదు. ప్రతీసారిలాగే ఈసారీ, ఆశగా. టిక్కెట్టుని భద్రంగా మడిచి జేబులో వేసుకున్నాడు.

కిష్టయ్య కొట్టు ఎంక్వయిరీ కౌంటరు. ఎవరో ఒకరు వచ్చి ఏదో ఒకటి అడిగి పోతూవుంటారు. "సిర్పూరు పోయే బస్సు ఎప్పుడొస్తది?" ఓ ఖద్దరు కంఠం దర్పంగా పలికింది. కిష్టయ్య ఖద్దర్నీ, దర్పాన్నీ, కంఠాన్నీ మూడూ మేళవించిన ఆకారాన్నీ నింపాదిగా చూసి. "ఎనిమిదింటికి" అన్చెప్పి పచ్చివక్కలు కత్తిరించడానికి సన్నాహాలు చేసుకుంటుండగా. "అరే! కిష్టయ్యా! రెండు పాన్లు కట్టరా! ఒకటిచ్చి ఇంకోటి పేక్ చెయ్యి. తెల్సుగా, సుఖా. కత్తా. శివాజీకశ్మీరా" అంటూ హడావుడిగా వచ్చి. ఆర్డరిచ్చిన హెడ్డుకి ఓ నమస్కారం పారేసి పాన్ కట్టడంలో నిమగ్నమయేడు. ఆర్డరిచ్చి యిటు తిరిగిన హెడ్డు కానిస్టేబులు వెంకటయ్యకి ఖద్దరు కనపడేసరికి "కిషన్‌రావ్‌గారా! నమస్తే! మంచిగున్నరా! కనబడతలేదే! సిర్పూరు పోతున్నారా! తహశీలుకా! నేను గూడ జరూరుగ కోర్టుకు వచ్చేదుంది. ఎస్సై ఫోంజేసి ఆగమన్నాడు. కిష్టయ్యా! సారిక్కూ ఓ పాను. ఎట్లా కావాల్సార్! తీసుకోండి సార్! సాదా కోప్రా ఇలాచీ తొరగా చెయ్యి" అని పలకరింపులు, పరామర్శలు కానిచ్చి నిల్చున్నాడు. ఖద్దరు చూపు "భాగ్యలక్ష్మి" మీగపడింది. హెడ్డు ఆ సంగతి కనిపెట్టి "మళ్ళ మొగలెట్రను అదేంటో దొంగలంజ కొడుకులిక్కితప్ప మంచోల్లకి తగల్నే తగల్దు." ఖద్దరు చేతులు ఫెళఫెళ టిక్కెట్లను రెపరెపలాడించి. మూడు సీరీస్‌లోంచి మూడు టిక్కెట్లు తీసి పదిరూపాయలనోటిచ్చాయి. పొద్దున్నే వచ్చిన పెద్దనోటుని. లేని చిల్లరని చూసుకుని. అరటిపళ్ళ అఫ్‌జల్‌ని కేకేసి, చిల్లర తీసుకుని ఖద్దరు చేతికిచ్చాడు కిష్టయ్య.

ఖద్దరు చేతికి పానందించి, తనోటి వేసుకుని, పేటు ఫిరాయించి. "లాటరీ మంచిదే గాని. తనోడికొస్తే బాగుంటుంది" అన్నాడు హెడ్డు. ప్రభుత్వం ప్రజల క్షేమంకోసమే లాటరీ పెట్టాలన్నట్లు. అలా అంటూనే

"నాకోటియ్యి కిషయ్యా!" అంటూ కిష్టయ్యకి అవకాశం ఇవ్వకుండానే ఎర్ర సీరీస్ లోంచి ఒకటి యెంచి తీసుకుని జేబులో చెయ్యిపెట్టి, పాన్ డబ్బులిస్తూ, లాటరీటికట్ చూపించి "మళ్ళా యిస్తా" నన్నట్లుగా సంజ్ఞ చేశాడు. కిష్టయ్య కిష్టం లేకపోయినా వూరుకున్నాడు. హెడ్డు యిసానన్న వాటిలో చాలాభాగం రావు. అసలే అది లాటరీ టిక్కట్టు. తీరా డ్రా అయాక రాకపోతే "రాలేదుగదయ్యా కిష్టయ్యా" అంటాడేమో హెడ్డు.

ఇంతలో దుమ్మురేపుకుంటూ బస్సొచ్చి ఆగింది.



ఇదొక్కటే కిష్టయ్యకి చిరాకు కలిగించేది. ఆ రోడ్డుకు సిమెంటుగానీ, తారుగానీ లేవు బస్సులు వచ్చేప్పుడు, పోయేప్పుడూ దుమ్మురేగడం. కిషయ్యను మూగడం నిత్యం జరిగేదే. అందుకే కిష్టయ్య చిరాకు పడ్డా క్రమంగా అలవాటుపడ్డాడు.

బస్సు కండక్టరూ, డ్రైవరూ కిష్టయ్య దగరకొచ్చారు. ఒకరు సిగరెట్లు, ఇంకొకరు పాన్ తీసుకుని "భాగ్యలక్ష్మి"ని చూసి ఆగారు కండక్టరు ఒకటి తీసుకున్నాడు కాని, డ్రైవర్ మాత్రం ఐదు టిక్కట్లు తీసుకున్నాడు అప్పుడే పదికిపైగా అమ్ముడయాయి. కిష్టయ్యకి సంతోషం వేసింది. ఈ లెక్కనయితే సాయంత్రానికి తననుకున్న పాతికకన్నా ఎక్కువే అమ్ముడవాలి. అప్పుడు తనుకూడా ఓ టిక్కట్టు తీసుకుంటాడు. మంచి టిక్కట్టు.

"కిష్టయ్య బాబూ" ఎవరా అని చూశాడు. భాగ్యమ్మ! పేరులోనే గాని నుదుటన లేని భాగ్యమ్మ. నుదుటన భాగ్యమే కాదు, బొట్టుకూడా లేదు. అసలు బొట్టు పోతూనే భాగ్యాల్ని తీసుకుపోయిందని భాగ్యమ్మ నమ్మకం. భర్త కాంట్రాక్టరు దగ్గర పన్చేస్తూ హఠాత్తుగా చనిపోయాడు. ఉన్నన్నాళ్ళూ బాగా బతి



## ఫ్రెంచ్

**ఉచిత పోస్టలు శిక్షణ**

నాలుగు నెలల సర్టిఫికెట్ కోర్సు వివరములు మరియు ప్రథమ పాఠం కొరకు కవరు పంపండి.

**Imperial Institute (A.D.)**
Karolbagh,
New Delhi-110 005.

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

## తెల్ల మచ్చలు

తెల్లమచ్చలు లేదా చర్మ వ్యాధులున్న యెడల విచారించకండి. ఖరీదు లేకుండా "విజయ భూతి" మందు ఒక ట్రయల్ కొసం ఆర్డరుచేసి 5 రోజులలోనే స్వస్థత పొందండి. ఇంగ్లీషులోగాని హిందీలోగాని రోగలక్షణాలు వివరంగా వ్రాయండి.

**Oriental Company (B. H. 11)**
**P.o. Katri Sarai (Gaya)**

## ఉత్తమమైన పుస్తకాలు

ఫొటోగ్రఫీ 15/-, దాంపత్య జీవితం 15/- కోక శాస్త్రం 15/-, పడకగది రంగు ఫోటోలు 15/-, కామసూత్ర 15/-, సెక్సు అట్లాస్ 15/-, టైలరింగ్ & కటింగ్ 15/-, రేడియో & ట్రాన్సిస్టర్ గైడ్ 30/-, పోస్టేజి రు. 4/- అదనం. నేడే ఆర్డరు చేయండి.

**STAR BOOK DEPOT (AJ)**
Chhapeti. Aligarh.

## దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా వరి బీజం (బుడ్డ) ఇస్నోఫీలియా, ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయం (గ్యాస్ట్రిక్) మూత్ర, స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

**డా॥ దేవర**
5/1 బ్రాడీపేట, గుంటూరు. A.P.


కినా. అతగాడు పోయాకగానీ తెలీలేదు. తనకేమీ మిగల్చలేదని ఎదిగిన కొడుకు కాంట్రాక్టరు వెంట వెళ్ళిపోయాడు. పని కోసం. యాభయి ఏళ్ళొచ్చాక, బ్రతుకు తెరువు కరువై వాళ్ళ కాళ్ళూ, వీళ్ళ కాళ్ళూ పట్టుకుని ఈ ప్రైమరీ స్కూల్లో స్వీపరుగా చేరింది. అదీ క్లుప్తంగా భాగ్యమ్మ చరిత్ర. జర్దాతినే అలవాటు చేత స్కూలుకి వెళ్ళే ముందు కిష్టయ్య దగ్గరకొచ్చి యింత జర్దా, సున్నం వేయించుకుని పోతుంది.

తదేకంగా ఆశగా "భాగ్యలక్ష్మి"ని చూస్తున్న కిష్టయ్యకి డీవియేషన్. మళ్ళీ కిష్టయ్య చూపులు రంగు రంగుల భాగ్యలక్ష్మిపై మరలగా చూసిన భాగ్యమ్మ "అవేటి కిష్టయ్యబాబూ!" అనడిగింది. "గివి లాటరీ టిక్కెట్లు అవ్వా! రూపాయి కోటి- ఒకటి తీసుకున్నవంటె లక్షో సది. లక్షే కాదు. పదిరూపాయల్నుండి లక్ష దాకా ఎంతైనా వస్తది. ఒకటి తీస్కోరాదు" భాగ్యమ్మకి లాటరీలు తెలీవు కిష్టయ్య చెప్పిందీ అంతగా అర్థమవలేదు "ఏటెట్లా! మల్లా సెప్పుకొడకా!" అంది. మళ్ళీ వివరంగా చెప్పేడు కిష్టయ్య గవర్నమెంటోళ్ళే ఇది నడుపుతున్నారనికూడా చెప్పేడు కిష్టయ్య. గవర్నమెంటనగానే, ఏదో నమ్మకం కుదిరినదాన్లాగ, "సరే! నాకోటియ్యి" అని, బొడ్లో దోపుకున్న గుడ్డసంచి తీసి, అందులోంచి నాలుగు మడతలున్న రూపాయినోటుని, అదే లాటరీ రిజల్టన్నంత భద్రంగా విప్పి కిష్టయ్య చేతికిచ్చింది. నిజానికి భాగ్యమ్మకి గెలుపు కావాలన్న ఆశ లేదు. భర్త పోయాడు, ఎదిగిన కొడుకు తనదారి తను చూసుకున్నాడు. చేసేపనికి కడుపు నిండుతుంది. అదేదో వింతగానూ, కొత్తగానూ, స్వర్గానికో, చంద్రుడి దగ్గరకో వెళ్ళడానికి టిక్కెట్టు లాగానూ అనిపించి కొన్నది. గవర్నమెంటోళ్ళు అనగానే, వాళ్ళంతా మంచే చేసారని నమ్మి కొన్నది. కిష్టయ్య టిక్కెట్టు తీసి భాగ్యమ్మ చేతికివ్వబోగా. "నా కెందుకు బిడ్డా! మతిలేందాన్ని నీ కాడుంచు."

"నా తాన వద్దవ్వా! నీకాడే వుంచుకో. నంబర్లొచ్చినాక తీసుకొత్తే నే సెప్తా!"

"సమా గిదూ తెలీందాన్ని. ఏడీ యాదికుండదు. నంబర్లొచ్చినాక నువ్వే సెప్పుదువు."

"ఏంది భాగ్యమ్మా! లాటరీ గొంటున్నావ్- కొనుకొను. కిష్టయ్యా పాన్ కట్టయ్యా! రత్నకిమామ్" అంటూ వచ్చాడు పోచం. పోచంఅంటే ఆ వూళ్ళో అందరికీ తెలుసు. అతడు చెయ్యని వ్యాపారం లేదు. అరువులేని కొట్టులేదు మొదటో ఓ ఆరెంపీ దగ్గర కాంపౌండరుగా చేసేడు కొన్నాళ్ళు. చేసి స్వంతంగా మందుల పెట్టె పట్టుకు తిరిగాడు. తర్వాత కూరగాయలమ్మేడు. కిళ్ళీబడ్డీకూడా నడిపేడు. ఎలక్షనప్పుడు ఖద్దరు తొడిగి కాంపేన్ చేసాడు. స్టూడెంటు కుర్రాళ్ళు స్ట్రైకుచేస్తే. బుష్షరు వేసుకొచ్చి స్ట్రైకు బుష్‌లో దూరుతాడు ఇలాంటి బహూకృత వేషధారి, ఏకానేక వ్యాపారి అయిన పోచం. వ్యాపారం లాభించనందుకా, ఎలక్షనూ, స్ట్రైకులూ వగైరాలేమి లేనందునా. ప్రస్తుతం పెద వ్యాపారాలున్న మార్వాడీగగర చిన్న చిన్న పనులు చేసిపెడుతూ కాలక్షేపం చేస్తున్నాడు. అలాంటి పోచం కిష్టయ్యకి తెలీకపోవడమేమిటి? అరువుకూడా వుంటేనూ. భాగ్యమ్మకి తెలుసు. భరపోయినప్పుడొచ్చి పరామర్శించాడు.

"మూడు పోచం! టిక్కెట్టుకొని నాతాన దాస్తనంటది." అన్నాడు కిష్టయ్య తనకెందుకొచ్చిన బాధ్యతన్నట్లుగా.

"నాకు సదువు రాదాయె, తెల్విలేదాయె నా కొడుకు లాటోడివి. నీ కాడే ఉంచుకోమన్న తప్పేటి పోచం?"

"నీ కాడుంచుకోరాగటయ్యా కిష్టయ్యా? గుసలేం జేసది. పైస లొస్తే నువ్వ ఇవ్వకపోతవా?"

"సరేలే యవ్వా! నాకాడ్నే వుంచుతాలే. నువ్వెల్లు." అన్నాడు కిష్టయ్యా చివరకి. అంటూ-తన వెనక షెల్ఫులో వున్న వెంకటేశ్వరస్వామి పటం వెనక పెటాడు. భాగ్యమ్మ జర్దా వేసుకుని స్కూలువైపు నడిచింది.

స్కూలుపిల్లలు గుమిగూడి, బిళ్ళలు, చాక్లెటు కొనుక్కుపోతున్నారు. టైం తొమ్మిది దాటింది. కిష్టయ్య యిల హడావుడిగా వుండగానే సిర్పూరునుండి అసిఫాబాదు పోయే బస్సు రావడం, దుమ్ము రేగడం, వెళ్ళడం అన్నీ జరిగేయి. వాళ్ళ తమ్ముడు చాయ్ తెచ్చాడు చాయ్ తాగుతుండగా అప్పటిదాకా అక్కడేవున్న పోచం "నాకోటియ్యరాది కిష్టయ్యా!" అన్నాడు లాటరీ టిక్కెట్లను చూపిస్తూ. కిష్టయ్య పురిమాడు. "హోడ్డు పైసలివ్వనందుకే బాధపడ్డాడు. అలాంటిది" పోచం ఏదైనా ఉవరి దొరుకతదిగాని, గిది కాదు. పుక్కాని కిసలేరాడు. ఏరికెందా?" పోచం మాట్లాడలేదు. ఏం మాట్లాడాలో తెలీక. రాని నవ్వొకటి నవ్వి పానేసుకుని "మాపటికిస్తాలే" అంటూ వెళ్ళిపోయాడు.

పన్నెండు దాటాక. బస్టాండులో రష్ తగ్గింది. కిష్టయ్య భోజనానికెళతా

తమ్ముణ్ణి కూర్చోపెట్టాడు. పాన్, సిగరెట్ల సంగతి వాడికి తెలుసు. లాటరీ టిక్కెట్ల గురించి క్షుణ్ణంగా చెప్పాడు. ఎంత బాగా తెలిసిన వాళ్ళొచ్చినా లాటరీ టిక్కెట్టు మాత్రం అప్పు ఇవ్వొద్దని ఖచ్చితంగా చెప్పేడు. సాయంత్రం బస్సులు ఎక్కేదిగే పాసింజర్లతో, బస్సుల కోసం ఎదురుచూసేవాళ్ళతో, సజావుగానే సాగిపోయింది వ్యాపారం కిషయ్యకి. రాత్రి ఎనిమిదింటికల్లా దుకాణం కట్టేసాడు ఎందుకంటే ఆరూట్లో ఎనిమిదితర్వాత బస్సుల్లేవు ఆరోడ్లో జనసంచారం కూడా వుండదు. పొద్దున్న ఏడింటికి తెరవడంచేత, కొట్టుమీద భరోసాగల మరోవ్యక్తి కూచోడానికి లేకపోవడంచేత, ఎనిమిదింటికి అలిసిపోయి నట్లనిపిస్తాడు కిష్టయ్య. ఆ రోజుకూడా ఎనిమిదవగానే కట్టేస్తూ తనకిష్టమైన నీలంరంగు కట్టలోంచి ఓ టిక్కెట్టుతీసి, నంబరు చూసి, వెంకటేశ్వర పటంవెనక దాచేశాడు. ఆ నంబరుని షెల్ఫుమీద సన్నగా పెన్సిలుతో వ్రాశాడు. ఎన్నెమ్మిదయాయో అని లెక్కపెట్టగా ముప్పైకి తేలాయి. తృప్తిగా నిట్టూర్చాడు.

* * *

పదిహేను రోజులు గడిచిపోయాయి. ముందురోజే "భాగ్యలక్ష్మి" లాటరీ డ్రా జరిగింది. ఆ రోజు పేపర్లో నంబర్లొస్తాయి. కిషయ్య దగ్గర టిక్కెట్టు కొన్నవాళ్ళెవరూ అంతగా జ్ఞాపకం పెటుకుని డ్రాగురించి అడగలేదు. పక్కనేవుంటాడు కాబట్టి అరటిపళ్ళ అఫ్జల్ ఒకటి రెండుసారడిగాడు మైసయ్యకూడా అడిగేడు. భాగ్యమ్మ అప్పుడప్పుడు వచ్చినా ఆ సంగతే ఎత్తేదికాదు. కిష్టయ్య కూడా పెద్దగా ఆశపడలేదు. మొత్తం మూడువందల టిక్కెట్లకి పాతిక మిగిలిపోయాయి. పెద్దగా లాభంలేకపోయినా, నష్టమూలేదు. ఈ రోజు పేపరు రాగానే, డ్రా సంగతి జ్ఞాపకం వచ్చి, గబగబా పేజీలు తిరగేసి చూశాడు. పడ్డాయి. డ్రా నంబరు కనపడగానే, పక్కనేవున్న అఫ్జల్ని కేకేసి, "లాటరీకీ నంబర్ నికేలే" అని కేకేశాడు కిష్టయ్య. అఫ్జల్ గబగబా వచ్చాడు కత్తిని గెలకి గుచ్చి. జేబులోంచి మాసిపోయి, నలిగిపోయున్న టిక్కెటు తీసి, ఆత్రుతగా నంబరూ, పేపరూ చూడసాగాడు. అటుగాపోతున్న మైసయ్య రిక్షా ఆపి, లాటరీ డ్రా అనగానే పేపర్లో తల దూర్చాడు. ఇద్దరి టిక్కెట్లు తీసుకుని, ఇద్దర్నీ తప్పించి కిషయ్య జాగ్రత్తగా చూశాడు "నై నిక్లారే" అని పెదవి విరిచాడు. "తుమారా దేఖేంగే" కిష్టయ్య


ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రి
శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి
నూతన సంవత్సర కానుక-
అతను-గౌరవ ప్రతిష్ఠలకు మారు పేరు!
కళంకానికి ప్రతిరూపం-ఆమె!
ప్రేమసూత్రంతో బంధింపబడిన ఈ రెండు జీవితాల రసమయ చిత్రీకరణే......
ప్రేమసింహాసనం
వెల: 15-00

మీ దగ్గరలో వున్న బుక్ షాపుల్లో అడగండి! లేదా - పుస్తకం ధరలో 1 రూపాయి తగ్గించి M.O. చేయండి ఆ రూపాయికి వి.పి.లో పంపగలం!

నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్,
విజయవాడ-520002



స్టీలు మరియు ప్లాస్టిక్ జార్లతో
450 వాట్ మోటార్, రెండు రంగులలో
JOHNSON మిక్సర్ గ్రైండర్
సోనోవిజన్, ఏలూరురోడ్డు, విజయవాడ-2.



* విజయవాడలోని ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో మా జాన్సన్ స్టాలు నెం. 31ను సందర్శించండి.
* ఉచిత సింగపూర్‌యాత్ర వివరాలు తెలుసుకోండి.



**New Technical College**

ది సౌత్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైన్ సర్వే
S.I.M.S. A.P
గూడూరు — నెల్లూరు జిల్లా
(కరస్పాండెన్సు కోర్సు & ఓరల్ కోర్సు)
కోర్సు : "మైన్ సర్వేయర్సు సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ"
పరీక్ష : గవర్నమెంట్ ఆఫ్ ఇండియా — బోర్డు ఆఫ్ మైనింగ్ ఎగ్జామినేషన్స్

ప్రభుత్వ లేదా ప్రైవేటు గనులలో
రు. 1,000/-పైగా ప్రారంభ జీతము. నిరుద్యోగము లేదు.

విద్యార్హత : యస్. యస్. సి. లేదా మెట్రిక్.
ఉన్నత విద్యార్హత గలవారికి ప్రాముఖ్యత ఇవ్వబడును.
వివరములకు రు. 5/- M. O. చేయండి

Director,
The South Indian Institute of Mine Survey,
GUDUR-524 101, Nellore Dt

# మల్లెపందిరి

## వైద్య నైపుణ్యం

వైద్యుడి గొప్ప ఏమిటంటే రోగాలకి, మందులకి ల్యాటిన్ నేమ్స్ ఎరిగి ఉండడం అని కొందరంటారు. అవి మనకు ఎలాగూ తెలియవు అందుచేత ఆయన తెలిసినవాడన్నమాట. వైద్యం మాట దేవుడెరుగు

ప్రాచీనులు కొందరు వైద్యాన్ని గురించిన రహస్యం ఇలా చెప్పారు.

యస్య కస్యాపి మూలేన
యేన కేనాపి పేషయేత్
యస్మై కస్మై ప్రదాతవ్యం
యద్వా తద్వా భవిష్యతి.

ఒక గురువు రహస్యంగా శిష్యుడికి బోధిస్తున్నాడు. ఏదో ఒక చెట్టునుంచి ఏదో ఒక వేరును ఎలాగో అలా పిండికొట్టు (పచ్చడిచెయ్యి) అన్నాడు గురువు.

అప్పుడేంచెయ్యాలి? అని శిష్యుడడిగాడనుకొండి. దానికి గురువిలా సమాధానం చెబుతున్నాడు:

"ఎవరికో ఒకరికి (రోగికన్నమాట) ఇవ్వాలి."

ఇస్తే ఏం జరుగుతుంది? అని శిష్యుడు మళ్ళీ అడిగాడనుకోండి.

అప్పుడు గురువు సంశయం మరి కలగకుండా సమాధానం చెబుతున్నాడు:
"ఏదో ఒకటి జరుగుతుంది."

అంటే రోగం నయమైతే నయమౌతుంది- లేకపోతే వికటిస్తుంది. దానిష్టం. నువ్వేమీ బాధపడకు అన్నాడన్నమాట- 'కర్మణ్యే వాధికారస్తే' అన్నట్టు.

—సౌభరి

వెనక్కి తిరక్కుండా. వెంకటేశ్వరపటం వెనక్కి చెయ్యిపోనిచ్చి టిక్కెటుతీశాడు. నంబరు చూస్తుండగా మైసయ్య అది లాక్కుని పేపరు వెతకడం ప్రారంభించాడు.

"నే చూస్తున్నగద! నీకెందుకు తొందర!" అని మైసయ్య చేతిలోంచి పేపరు తీసుకుని. కిష్టయ్య చూస్తున్నాడు. చూస్తూ చూస్తూ ఠక్కున ఆగిపోయాడు టిక్కెట్టు వైపు. పేపరువైపు మార్చి మార్చి చూశాడు. గట్టిగా అరిచాడు. "లగ్గయారే!" మైసయ్య అఫ్‌జల్. యించుమించు పేపర్‌మీద పడిపోయారు. ఆ కేకలకి చుట్టుపక్కలవాళ్ళు గుమిగూడారు. క్షణాలమీద ఆ వార్త అంటువ్యాధిలా వ్యాపించింది. "కిళ్ళీకొట్టు కిష్టయ్యకి లాటరీ వచ్చింది" అని. ఎంతో యెవరికీ తెలీదు. మైసయ్యకి, అఫ్‌జల్‌కి కిష్టయ్యే చూపించేడు పదివేలు వచ్చేయన్నాడు. చాయ్ తెప్పించమన్నాడు అఫ్‌జల్. మైసయ్య అప్పుడే హోటల్‌వాడిని కేకేసి వచ్చేడు. ఇలా లాటరీ హడావుడిలో అందరూ వుండగా కిష్టయ్యకి సడన్‌గా భాగ్యమ్మ టికెట్టు జ్ఞాపకంవచ్చింది. పటం వెనక చెయ్యి పెటి తీశాడు. నంబరు చూశాడు ఆ నంబరు. షెల్ఫు మీద నంబరూ ఒకటే- అంటే తన టిక్కెట్టు. అంటే లాటరీ వచ్చింది తనకి కాదు. భాగ్యమ్మకి. అందరికీ తనదనే చెప్పేడే- అఫ్‌జల్ చేతిలోవున్న టిక్కెట్టు లాక్కుని చూశాడు. రెండిటికీ ఒక్క నంబరు మాత్రమే తేడా. సీరీస్. ముందు అయిదంకెలూ సమానమే- ఇప్పుడేం చెయ్యడం?- నాదికాదు. భాగ్యమ్మదని చెప్పడమా? భాగ్యమ్మకు తన నెంబరేదో తెలీదు. భాగ్యమ్మ టిక్కెట్టు నా దగ్గరున్నట్టు కూడా ఇంకెవరికీ తెలీదు — ఒకవేళ భాగ్యమ్మకి యింత డబ్బొచ్చినా ఏం చేస్తుంది? అందరికీ తెలిసిన డబ్బుకాబట్టి యెవడైనా కన్నం వేస్తాడు అదే నాదయితే ఓహ్! వ్యాపారం పెంచుకోవచ్చు. పెళ్ళి చేసుకోవచ్చు. సుఖపడొచ్చు. పోనీ భాగ్యమ్మకిచెప్పి తనకిసగం యిమ్మంటే? ఎందుకిస్తుందీ? ఎంత ముసల్ది. అమాయకురాలయితే మాత్రం "నీకు పదివేలొచ్చాయి. నాకు సగం యిమ్మంటే" యిస్తుందా? ఈ పదివేలు యెవరివి? నావే నావే నావే ముమ్మాటికీ నావే.

"ఓ దూస్‌రా టిక్కెట్ కిసేకా హై భాయ్" అని అఫ్‌జల్ కిష్టయ్య చేతిలోని టిక్కెటు తీసుకుంటూ అడిగాడు కిష్టయ్య ఆలోచిస్తున్నాడు. ఎవరిదా టికెటు? ఎవరిదని చెప్పాలి?

"తుమారా హైక్యా" అని పేపర్లోకి చూస్తున్నాడు అఫ్‌జల్. కిష్టయ్యకి కిష్ట సమయం. ఎప్పుడూ ఇలాటి సమస్య రాలేదు. ఎప్పుడూ దొంగతనం చెయ్యాలని గాని. మోసం చేసి సంపాదించాలనిగాని అనుకోలెదు కిష్టయ్య. అలాగనీ సంపాదించిన ప్రతీ పైసా నిజాయితీగా సంపాదించాలన్న నియమంగానీ లేదు కిష్టయ్యకి. ఇప్పుడెక్కువగా ఆలోచించే వ్యవధి లేదు. త్వరగా- అటో ఇటో తేలిపోవాలి భాగమ్మ పదివేలు - నావే పదివేలు - కావలిస్తే భాగ్యమ్మకి ఓ వంది సే చాలు. అదే పదివేలు - పదివేలు నావే - పెద్ద దుకాణం. భార్య. ఇల్లు- అన్నీ నావే - భాగ్యమ్మ ముసల్ది. ఇవాళో. రేపో వెళ్ళిపోయేదే - నాకెంతో జీవితం వుంది.

"ఇస్ కో నహీ లగా" అని టిక్కెట్టు ఇచ్చేసి. వరించని అదృష్టాన్ని అంకెల్లో వెతుక్కుంటున్నాడు అఫ్‌జల్.

"ఓ భాగ్యమ్మా కా హై" అన్నాడు కిష్టయ్య అఫ్‌జల్ ఇచ్చిన టిక్కెట్టు జార్చేస్తూ—

●



పురుళ్ళ గదిలోకి యింకా ప్రవేశించకుండానే ఒక ఇల్లాలు ఆస్పత్రి వనంలో బిడ్డను ప్రసవించింది. తరువాత ఆమె భర్తకు పురుటి గది చార్జీలకు బిల్లు వెళ్ళగా అతను గదిలో ప్రసవించలేదని అభ్యంతరాన్ని వెలిబుచ్చాడు. దానికి ఆ ప్రసూతి వైద్యాలయంవారు తోటలో ప్రసవించినందుకు అని బిలుని దిద్ది సమర్పించారు.

(హాస్యం వైదేశికం)